క్లుప్తంగా

బాలికల గురుకులం తనిఖీ



న్యూశాయంపేట: హనుమకొండ హంటర్ రోడ్డులోని మైనారిటీ బాలికల గురుకులాన్ని జిల్లా మైనారిటీ సంక్షేమాధికారి కేఏ.గౌస్ హైదర్ శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా భోజనాన్ని పరిశీలించి, హాస్టల్ పరిశుభ్రతను పరిశీలించారు. విద్యార్థులతో ముచ్చటించి వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని ప్రిన్సిపాల్ నీరజను ఆదేశించారు.

అత్యవసర పరిస్థితుల్లో 100కు డయల్ చేయండి

కాజీపేట: వర్షాలు ఎడతెరిపి లేకుండా కురుస్తున్న నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీఐ సుధాకర్ రెడ్డి సూచించారు. కాజీపేట 61వ డివిజన్ ప్రశాంత్ నగర్ కాలనీలో శనివారం సాయంత్రం సిబ్బందితో కలిసి పర్యటించి కాలనీవాసుల సమస్యలు తెలుసుకున్నారు. కాజీపేట పోలీసులు 24 గంటలపాటు అందుబాటులో ఉంటారని, ఏదైనా ఆపద ఎదురైతే డయల్ 100 నంబర్‌కు కాల్ చేయాలని అన్నారు.

ఐటీఐలో ఉచిత వైద్య శిబిరం



కాజీపేట: కాజీపేట ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ (ఐటీఐ)లో విద్యార్థులతో పాటు అధ్యాపకులకు శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య శిబిరాన్ని కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్ రావు ప్రారంభించగా, వైద్యులు హాజరై నేత్ర, దంత వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.

సెంట్రల్ లైటింగ్ ప్రారంభం



కాజీపేట: కాజీపేట 62వ డివిజన్ రహమత్ నగర్ కాలనీలో చోటా మసీదు సమీపంలో సెంట్రల్ లైటింగ్ సిస్టమ్‌ను కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ శనివారం ప్రారంభించారు. మున్సిపల్ సాధారణ నిధుల నుంచి రూ.5 లక్షల వ్యయంతో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసినట్లు వివరించారు. కార్యక్రమంలో మసీదు అధ్యక్ష, కార్యదర్శులు ఎండీ.ఖాజా, హజ్రత్ జలీల్, కాలనీపెద్దలు కుర్షిద్ భాయ్, దస్తగిరి, అమీర్, మంతుర్తి బొంద్యాలు, కట్కూరి రవి తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్త కుటుంబానికి చేయూత



కాజీపేట రూరల్: కాజీపేట 47వ డివిజన్ బాపూజీనగర్‌కు చెందిన, కాంగ్రెస్ కార్యకర్త నీలం భానుచందర్ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నాడు. ఈ మేరకు ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి ఆదేశానుసారం అతడిని పరామర్శించి 25 కిలోల బియ్యాన్ని శనివారం పంపిణీ చేసినట్లు నాయకుడు పసునూరి మనోహర్ తెలిపారు. కార్యక్రమంలో పార్టీ డివిజన్ అధ్యక్షుడు షేక్ అజ్గర్, నాయకులు ఇప్ప శ్రీకాంత్, మైసారపు సిరిల్‌లారెన్స్, మానస, మధు, వెంపటి నాగమహేష్, సిలువేరు విజయభాస్కర్, దొంగల కుమార్ యాదవ్, నీలం రాజయ్య పాల్గొన్నారు.

పొగాకు ఉత్పత్తులు విక్రయిస్తున్న వ్యక్తిపై కేసు

మడికొండ: నిషేధిత పొగాకు ఉత్పత్తులను విక్రయిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు మడికొండ ఇన్‌స్పెక్టర్ కిషన్ తెలిపారు. నెహ్రూనగర్‌లో ఇరుకుల రాజేశ్వర్‌రావుకు చెందిన కిరాణ షాపును ఎస్సై రాజ్‌కుమార్ శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా షాపులో నిల్వ చేసిన పొగాకు ఉత్పత్తులను స్వాధీనం చేసుకుని, నిందితుడిపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ కిషన్ వివరించారు.

భద్రకాళి దేవస్థానం పాలక మండలి సభ్యుడికి సన్మానం



కాజీపేట: కాజీపేట మండలం సోమిడి పెద్దమ్మ తల్లి ఆలయంలో భద్రకాళి దేవస్థానం పాలక మండలి సభ్యుడు పాలడుగుల ఆంజనేయులును పూర్వ విద్యార్థుల సంఘం సభ్యులు శనివారం సన్మానించారు. భవిష్యత్‌లో మరిన్ని మంచి అవకాశాలను అందిపుచ్చుకోవాలని వారు ఆకాంక్షించారు.

ప్రారంభానికి మోక్షమెప్పుడో?

- హసన్‌పర్తిలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు
- రెండుసార్లు ప్రారంభోత్సవం వాయిదా

హసన్‌పర్తి: హసన్‌పర్తిలో కొత్తగా ప్రారంభించనున్న ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ ఎప్పుడు ప్రారంభమవుతోందనని స్థానికులు ఎదురుచూస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా 14 ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్లకు ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. అందులో వరంగల్ డివిజన్‌లో హసన్‌పర్తికి ఒకటి అధికారులు కేటాయించారు.

హనుమకొండ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో..

ప్రస్తుతం హనుమకొండ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్‌పై అధిక భారం పడడంతో కొత్తగా ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ ప్రతిపాదన తెరపైకి వచ్చింది.



ప్రారంభానికి సిద్ధంగా ఉన్న ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్

హనుమకొండ ఎక్సైజ్ పరిధిని రెండుగా విభజిస్తూ కొత్తగా హసన్‌పర్తిలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ ఏర్పాటుకు ప్రభుత్వం ఓకే చెప్పింది. హసన్‌పర్తి మండలం కేంద్రంలోని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్మించిన భవనంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ నిర్వహణ కోసం కలెక్టర్ అనుమతి కూడా ఇచ్చారు.

రెండుసార్లు వాయిదా

ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ ప్రారంభ కార్యక్రమం రెండుసార్లు వాయిదా పడింది. మూడు నెలల క్రితం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ ప్రారంభానికి అన్ని ఏర్పాట్లు చేశారు. చివరి క్షణంలో ప్రభుత్వం నుంచి అనుమతి రాలేదని వాయిదా వేశారు. ఈ నెలలో మరోసారి ప్రారంభానికి పోలీస్‌స్టేషన్‌ను ముస్తాబు చేశారు. స్థానిక ఎమ్మెల్యే కేఆర్.నాగరాజును ముఖ్యఅతిథిగా ఆహ్వానించారు. చివరి క్షణంలో మళ్లీ ప్రారంభ కార్యక్రమాన్ని వాయిదా వేశారు. స్థానికంగా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ ఏర్పాటు చేస్తే దూరభారం తగ్గుతుందని స్థానిక వాహనదారులు అంటున్నారు. కాగా, ప్రభుత్వం నుంచి పూర్తిస్థాయి అనుమతి వచ్చాకే ప్రారంభిస్తామని హనుమకొండ ఎక్సైజ్ సీఐ దుర్గాభవాని వివరించారు.

కార్గిల్ అమర వీరులకు ఘన నివాళి



హసన్‌పర్తి: అమర జవాన్లకు కొవ్వొత్తులతో నివాళులర్పిస్తున్న స్థానికులు



కేయూలో ఎన్‌సీసీ క్యాంపులో ప్రదర్శనలిస్తున్న ఎన్‌సీసీ కేడెట్లు

హసన్‌పర్తి: నగర వ్యాప్తంగా కార్గిల్ విజయ్ దివస్‌ను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్గిల్ అమర వీరులకు ఘన నివాళులర్పించారు. నగరంలోని ఒకటో డివిజన్ ముచ్చర్లలో కొవ్వొత్తులతో ప్రదర్శన నిర్వహించి అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో స్థానికులు ఇంద్రాసేనారెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, హరిప్రసాద్‌రెడ్డి, గణపతిరెడ్డి, సాయిరెడ్డి, సంజీవరెడ్డి, రాజిరెడ్డి, హరివర్ధన్ రెడ్డి, వర్ధన్, శివరాం, శంకర్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

కేయూలో ఎన్‌సీసీ క్యాంపులో..

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీలో 10వ బెటాలియన్ ఎన్‌సీసీ వరంగల్ గ్రూప్ ఆధ్వర్యంలో క్యాంపు కొనసాగుతోంది. ఈ సందర్భంగా కార్గిల్ విజయ్ దివస్‌ను శనివారం నిర్వహించినట్లు క్యాంపు కమాండెంట్ కల్నల్ ఎస్.రామదురై తెలిపారు. 1999, జులై 26న టైగర్ హిల్స్‌పై తమ దేశ జాతీయ జెండాను భారత జవాన్లు ఎగురవేశారని గుర్తుచేశారు. ఈ సందర్భంగా ఎన్‌సీసీ కేడెట్ల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో లెఫ్టినెంట్ కల్నల్ రవికుమార్, కెప్టెన్ సతీష్, కెప్టెన్ డాక్టర్ సదానందం, రామ్‌సింగ్, రవీందర్, సొరస్య, కథం, సందీప్,



కరీమాబాద్‌లో వీర జవాన్ సతీష్ విగ్రహం వద్ద..

సుతారి, సందీప్ పవార్, గణేష్, రాధాకృష్ణ, రాజమాణిక్యం, జీవన్, సంధ్య, కళ్యాణి, సూపరింటెండెంట్ అరుణ తదితరులు పాల్గొన్నారు.

వీర జవాన్ సతీష్‌కు నివాళి

ఖిలా వరంగల్: కార్గిల్ విజయ్ దివాస్ సందర్భంగా వరంగల్ కరీమాబాద్ ప్రధాన రోడ్డులో ఏర్పాటు చేసిన వీర జవాన్ మాడిశెట్టి సతీష్ విగ్రహానికి బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్, నాయకులు శనివారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, మాచర్ల దీన్‌దయాళ్, బైరి నాగరాజు, రాజ్‌కుమార్, చిన్నారావు, కుమారస్వామి, ఉమేష్, శివకుమార్, శరత్, శ్రీనివాస్, సాకేత్, తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి పోరాటాలే శరణ్యం



సమావేశంలో మాట్లాడుతున్న గాదగోని రవి

ఖిలా వరంగల్: ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాలే మార్గమని ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి అన్నారు. వరంగల్ కరీమాబాద్‌లోని మున్నూరుకాపు సంఘ భవనంలో ఎగ్గేని మల్లికార్జున్, ఐతం నాగేష్, మాలోతు ప్రత్యూష అధ్యక్షతన భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య) వరంగల్ నగర ప్లీనరీ సమావేశం శనివారం జరిగింది. ముఖ్యఅతిథిగా రవి మాట్లాడుతూ కేంద్రంలోని మతోన్మాద బీజేపీ, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను విస్మరించి తమ ఇష్టానుసారంగా పాలన కొనసాగిస్తున్నాయని ఆరోపించారు. పేద, మధ్య తరగతి ప్రజలపై నిత్యావసర వస్తువుల ధరల భారం విపరీతంగా పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ప్రజా పోరాటాలే సమస్యల పరిష్కారానికి శరణ్యమని అన్నారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్, జగదీశ్వర్, నర్ర ప్రతాప్, మంద రవి, కన్నం వెంకన్న, రాగసుధ, మాలోతు సాగర్, ముక్కెర రామస్వామి, గోవర్ధన్, రాజు, మాలోతు పత్యూష, తాటికాయల రత్నం, మాలి ప్రభాకర్, ఇస్మాయిల్, నరసయ్య, దాసు రవి, రాజేందర్, యాదగిరి, మాధవి, స్వప్న పాల్గొన్నారు.

విద్యార్థులు వ్యసనాలకు దూరంగా ఉండాలి



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై శివ

కాజీపేట: ఆన్‌లైన్ గేమ్స్, గంజాయి, డ్రగ్స్, గుట్కా వంటి చెడు వ్యసనాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని ఎస్సై శివ సూచించారు. కాజీపేట 63వ డివిజన్ జూబ్లీ మార్కెట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పోలీస్ జాగృతి కళాబృందం ఆధ్వర్యంలో పలు అంశాలపై విద్యార్థులకు శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ తల్లిదండ్రుల మాటలకు గౌరవం ఇచ్చి చక్కగా చదువుకుని జీవితంలో ఉన్నతంగా రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో హెచ్ఎం బి.నర్సయ్య, ఏఎస్సైలు శ్రీధర్, జోయల్, సుధాకర్, నాగమణితో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

గురుకులాలకు పక్కా భవనాలు నిర్మించాలి

విద్యారణ్యపురి: రాష్ట్రంలో అనేక గురుకులాలు అద్దె భవనాల్లో అరకొర సౌకర్యాల మధ్య కొనసాగుతున్నాయని, అలాంటి గురుకులాలకు పక్కా భవనాలు నిర్మించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దామెర కిరణ్ డిమాండ్ చేశారు. హనుమకొండ రాంనగర్‌లోని ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో శనివారం నిర్వహించిన జిల్లా స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని, విద్యాశాఖ మంత్రిని నియమించాలని, ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలని కోరారు. సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు స్టాలిన్, జనరల్ సెక్రటరీ



సమావేశంలో మాట్లాడుతున్న దామెర కిరణ్

మంద శ్రీకాంత్, ఉపాధ్యక్షుడు కళ్యాణ్, బాధ్యులు బీరెడ్డి జస్వంత్, అనూష, పరిమళ, ఈశ్వర్, బొజ్జ రేవంత్, సాయికుమార్, ఇస్మాయిల్, సాల్మన్‌రాజ్, అజయ్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో గేదె మృతి

హసన్‌పర్తి: విద్యుదాఘాతానికి గురైన ఓ గేదె మృతిచెందిన సంఘటన నగరంలోని కోమటిపల్లి ప్రాంతంలో శనివారం చోటు చేసుకుంది. హసన్‌పర్తి మండలం దేవన్నపేటకు చెందిన కాశబోయిన ఐలయ్య తన గేదెలను కోమటిపల్లి సమీపంలో మేతకు తీసుకెళ్లాడు. మేత మేస్తున్న క్రమంలో ఓ గేదె విద్యుదాఘాతానికి గురై మృత్యువాత పడింది. గేదె విలువ సుమారు రూ.లక్ష ఉంటుందని, తనను ఆదుకోవాలని బాధితుడు కోరాడు.

వర్షాకాలంలో జాగ్రత్తలు పాటించాలి



విద్యార్థిని పరిశీలిస్తున్న డీఎంహెచ్ఓ అప్పయ్య

- హనుమకొండ డీఎంహెచ్ఓ అప్పయ్య

మడికొండ: వర్షాకాలంలో తగు జాగ్రత్తలు పాటించాలని విద్యార్థులకు హనుమకొండ డీఎంహెచ్ఓ అల్లెం అప్పయ్య సూచించారు. మడికొండలోని మండల పరిషత్ పాఠశాలలో నిర్వహించిన వైద్య శిబిరాన్ని డీఎంహెచ్ఓ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకునేలా విద్యార్థులకు ఉపాధ్యాయులు పలు సూచనలు చేయాలని అన్నారు. వారి తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించి వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. అనంతరం, మడికొండలోని ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. వైద్య సేవల రికార్డులు, హాజరు పట్టికను పరిశీలించారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వైద్య సేవలందించాలని వైద్య సిబ్బందికి సూచించారు. పాఠశాల హెచ్ఎం మల్లారెడ్డి, డాక్టర్ ఓంప్రకాష్, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

క్రమశిక్షణతో అభ్యసిస్తే లక్ష్యసాధన



శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న కళాశాల యాజమాన్యం

రామన్నపేట: క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసిస్తే లక్ష్యాలను సులభంగా సాధించవచ్చని లాల్ బహదూర్ కళాశాల పూర్వ విద్యార్థి, గ్లోబల్ హెడ్ ఆర్కిటెక్చర్ తక్కల్ శ్రీనివాస్ అన్నారు. వరంగల్ ఎల్బీ కళాశాలలో విద్యార్థులను ఉద్దేశించి శ్రీనివాస్ శనివారం విస్తృతోపన్యాసం చేశారు. తాను ఎల్బీ కళాశాల పూర్వ విద్యార్థినని గుర్తుచేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అరుణ డీహెచ్.రావు చైర్మన్ ప్రొఫెసర్ సూర్యనారాయణ మాట్లాడుతూ శ్రీనివాస్ అంచెలంచెలుగా ఎదిగి కళాశాల కీర్తిప్రతిష్టలు ప్రపంచానికి చాటి చెప్పారని అభినందించారు. కార్యక్రమంలో కళాశాల కోశాధికారి ఎస్.రమేష్, ఎగ్జిబిషన్ సొసైటీ సభ్యులు రాజశేఖర్, వైస్ ప్రిన్సిపాల్ రాజేందర్‌రెడ్డి, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడికి సన్మానం

ఖిలా వరంగల్: మున్నూరుకాపు సంఘం రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడిగా నీలం రాజుకిశోర్ నియమితులయ్యారు. ఈ మేరకు తన నియామకానికి సహకరించిన వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్‌ను ఆయన శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాజుకిశోర్‌ను నరేందర్ సన్మానించి అభినందనలు తెలిపారు.

కాలుష్య రహిత సమాజానికి కృషి

ఖిలా వరంగల్: విరివిగా మొక్కలు నాటి కాలుష్య రహిత సమాజ నిర్మాణానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని మిల్స్‌కాలనీ ఇన్‌స్పెక్టర్ బొల్లం రమేష్ సూచించారు. వన మహోత్సవం సందర్భంగా వరంగల్ 41వ డివిజన్ విశ్వనాథ కాలనీలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని శనివారం చేపట్టారు. స్థానిక కార్పొరేటర్ పద్మ, హార్టికల్చర్ అధికారి లక్ష్మారెడ్డి, స్థానికులతో కలిసి ఇన్‌స్పెక్టర్ మొక్కలు నాటి మాట్లాడారు. మానవాళి మనుగడ కోసం పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరారు. కార్యక్రమంలో రవీందర్, పరశురాములు, గౌరిశంకర్, జ్యోతి, వాసుదేవ్, సత్యనారాయణ, కృష్ణ, ధర్మపురి



మొక్క నాటుతున్న ఇన్‌స్పెక్టర్, తదితరులు

రాజగోవింద్, పోలోజు భాస్కర చారి, గణేష్ శర్మ, ప్రభుదాస్, ఎల్లయ్య, మదర్ థెరిస్సా పాఠశాల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ఓబీసీ మహాసభల వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

కేయూ క్యాంపస్: గోవాలో ఆగస్టు 7న జరగనున్న అఖిల భారత జాతీయ ఓబీసీ 10వ మహాసభలను విజయవంతం చేయాలని గౌడ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆరెగంటి నాగరాజు కోరారు. ఈ మేరకు కాకతీయ యూనివర్సిటీ మొదటి గేట్ వద్ద మహాసభల వాల్‌పోస్టర్లను శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న మహాసభలో బీసీలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్తు కార్యాచరణపై నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు. తెలంగాణలో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు చాగంటి సుమన్‌రాజ్, ఉపాధ్యక్షుడు అజయ్‌సింగ్, బాధ్యులు గణేష్, రఘు, భీమన్న, నితిన్, సాయికుమార్, సురేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



మహాసభల వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న సంఘం బాధ్యులు

యువకుడి ఆత్మహత్యాయత్నం

వేలేరు: మండలంలోని శాలపల్లి గ్రామానికి చెందిన తూముల కిరణ్ పురుగుల మందుతాగి ఆత్మహత్యకు యత్నించాడు. స్థానికుల కథనం ప్రకారం.. కిరణ్ ఇంటర్ వరకు చదివి ఇంటివద్ద ఖాళీగానే ఉంటున్నాడు. తల్లిదండ్రులు బతుకుదెరువు నిమిత్తం కొన్ని రోజుల క్రితం హైదరాబాద్ వెళ్లారు. ఇంట్లో ఒక్కడే ఒంటరిగా ఉంటున్నాడు. రాత్రి తన ఇంట్లో పురుగుల మందు తాగానని తన స్నేహితులకు ఫోన్ చేసి చెప్పాడు. దాంతో స్నేహితులు వచ్చే సరికే ఇంట్లోనే పడి ఉన్నాడు. చికిత్స నిమిత్తం వెంటనే ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు.

ఒక కెమెరా 100 మందితో సమానం



స్థానికులతో మాట్లాడుతున్న ఏసీపీ

నయీంనగర్: ఒక సీసీ కెమెరా 100 మందితో సమానమని, వాటి ఏర్పాటుతో నేరాలను అరికట్టవచ్చని హనుమకొండ ఏసీపీ నరసింహారావు అన్నారు. రెడ్డి కాలనీ సమ్మక్క సెంటర్‌లో కాలనీవాసులు ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఏసీపీ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీసీ కెమెరాలతో నేరస్తులను త్వరగా పట్టుకోవచ్చని తెలిపారు. కమ్యూనిటీ పోలీస్ కార్యక్రమంలో భాగంగా 54వ డివిజన్ శ్రీనగర్ కాలనీ వాసులతో హనుమకొండ ఇన్‌స్పెక్టర్ మచ్చ శివకుమార్ సమావేశం నిర్వహించారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎస్సై సతీష్, సిబ్బంది, కాలనీవాసులు పాల్గొన్నారు.

శాస్త్రోక్తంగా హనుమాన్ పారాయణం

ఖిలా వరంగల్: వరంగల్ కరీమాబాద్ రోడ్డులోని కాశీ విశ్వేశ్వరస్వామి దేవాలయం (బొమ్మల గుడి)లో దక్షిణ ముఖ హనుమాన్‌కు శాస్త్రోక్తంగా శనివారం పారాయణం నిర్వహించారు. మాటేటి సత్య గురుస్వామి ఆధ్వర్యంలో భక్తులు హనుమాన్ పారాయణం చేశారు. అంతకుముందు కాశీ విశ్వేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. నాగపూరి అశోక్, ఆకుతోట బాల కొమురెల్లి పాల్గొన్నారు.



హనుమాన్ పారాయణం చేస్తున్న భక్తులు

జాలువారే నీటిలో చేపల వేట



సోమిడి చెరువు మత్తడి వద్ద చేపలు పడుతున్న మత్స్యకారులు

కాజీపేట: కాజీపేట 62వ డివిజన్ సోమిడి ఊర చెరువు మత్తడి పడుతోంది. రెండు రోజులుగా వరుసగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా ఎగువ ప్రాంతాల చెరువులు, కాల్వల నుంచి వరద నీరు సోమిడి చెరువులోకి వస్తోంది. ఈ క్రమంలో చెరువు మత్తడి పడుతుండడంతో జాలువారే నీటిలో జాలర్లు, స్థానికులు శనివారం చేపల వేట సాగించారు. ప్రాణంతో ఉన్న చేపలను కొనుగోలు చేసేందుకు నగరవాసులు ఆసక్తి చూపడంతో, కిలోకు రూ.150 చొప్పున మత్స్యకారులు అక్కడే విక్రయించారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



సమ్మేళనంలో కిట్స్ పూర్వ విద్యార్థులు

హసన్‌పర్తి: కిట్స్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం కళాశాల సెమినార్ హాల్‌లో శనివారం జరిగింది. దేశ, విదేశాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులందరు ఒకచోట చేరి నాటి మధుర జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమానికి కిట్స్ పూర్వ విద్యార్థుల సంఘం జాతీయ కౌన్సిల్ సభ్యుడు పి.శ్రీధర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో కిట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అశోక్‌రెడ్డి, రిజిస్ట్రార్ డాక్టర్ కోమల్‌రెడ్డి, ప్రొఫెసర్ వేణుమాధవ్, డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ ప్రభాకరాచారి, తదితరులు పాల్గొన్నారు.

చెరువులో పడి వ్యక్తి మృతి

ఖిలా వరంగల్: ప్లాస్టిక్ చెత్త, బాటిళ్లు సేకరిస్తూ ప్రమాదవశాత్తు ఓ వ్యక్తి చెరువులో పడి దుర్మరణం చెందాడు. సమాచారం అందుకున్న మిల్స్‌కాలనీ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని చెరువులో నుంచి వెలికితీసి ఎంజీఎం మార్చురీకి తరలించారు. ఈ ఘటన శనివారం మధ్యాహ్నం ఉర్సుగుట్ట చెరువులో వెలుగు చూసింది. మిల్స్‌కాలనీ పోలీసుల కథనం ప్రకారం.. వరంగల్ కరీమాబాద్ బీరన్నకుంటకు చెందిన వరికొప్పుల రాజు ప్లాస్టిక్ చెత్త, బాటిళ్లు సేకరిస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఉర్సుగుట్ట చెరువు నీటిలో తేలియాడుతున్న ప్లాస్టిక్ చెత్త, బాటిళ్లను సేకరిస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు చెరువులో జారిపడి మృతి చెందాడు. బీరన్నకుంటకు చెందిన మృతుడి అక్క గండికోట స్వరూప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ రమేష్ వివరించారు.